Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699


# రాజధాని వార్తలు
## RAJADHANI VARTALU

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 06, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) శనివారం, 29-06-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు

- పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

# రామోజీరావు సంస్మరణ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- వ్యాపార రంగంలోనూ ప్రజాహితం చూసిన ఏకైక వ్యక్తి రామోజీరావు
- విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధుడు
- వేధింపులకు రాజీపడని మీడియా శిఖరం రామోజీ
- తెలుగుజాతి వెలుగు, స్ఫూర్తి రామోజీకి భారతరత్న ఇవ్వాలి
- వేధింపులకు, బెదిరింపులకు భయపడకుండా మీడియాను నడిపారు
- అమరావతిలో ఒక రహదారికి రామోజీ మార్గం అని, విశాఖలో చిత్రనగరికి రామోజీ పేరు పెడతాం
- అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.10 కోట్ల విరాళం అందించిన రామోజీ కుటుంబ సభ్యులు



**రాజధాని వార్తలు, అమరావతి:** వ్యాపార రంగంలోనూ ప్రజాహితాన్ని చూసిన ఏకైక వ్యక్తి రామోజీరావు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. సమాజం కోసం ఆలోచించి వ్యాపార, సినీ, సేవా, పత్రికారంగంలో రామోజీరావు తనకుతానే సాటిగా నిలిచారన్నారు. విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధులు రామోజీరావు అని అన్నారు. కానురులోని అనుమోలు గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి సీఎం చంద్రబాబు గురువారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామోజీరావు ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఈ సమాజానికి ఎంతో మేలు చేసిన రామోజీరావుకు ఏ విధంగా కృతజ్ఞత చెప్పగలుగుతామనడానికి నివాళులర్పించడమే మార్గం.

ఆయనలోని స్ఫూర్తిని మనమంతా గుర్తుపెట్టుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన వ్యక్తిగా ఏ విధంగా ఎదుగుతారనడానికి రామోజీ ఒక ఉదాహరణ. ఒకే ఒక ఎన్టీఆర్ ఉంటారు...ఒకే ఒక రామోజీరావు ఉంటారు. ఆ ఇద్దరినీ జీవితంలో ఎవరూ అధికమించలేరు. రామోజీ అసాధారణ శక్తి...వ్యక్తి కాదు..ఒక వ్యవస్థ. రామోజీరావు వ్యవస్థలను నిర్మించారు. ఆయన ఏ రంగాన్ని తీసుకున్నా నెంబర్-1గా నిలబెట్టారు. ఏం చేపట్టినా ఉన్నతస్థాయిలో ఆలోచించారు. పద్ధతి ప్రకారం నిజాయితీగా పని చేశారు. ప్రజాస్వామ్యం కోసం యోధునిలా పోరాటం చేశారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. కేంద్రం కూడా పద్మవిభూషణ్ ఇచ్చి గౌరవించింది. రామోజీ సమాజానికి చేసిన సేవకు ఆ అవార్డులు వచ్చాయి." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### విశ్వసనీయతకు మారుపేరు రామోజీ

"1962లో మార్గదర్శి చిట్ ఫండ్ స్థాపించారు. అంతకముందు...తర్వాత అనేక చిట్ ఫండ్ సంస్థలు వచ్చాయి...కానీ మార్గదర్శి నేటికీ మార్గదర్శిగానే ఉంది. గత ప్రభుత్వాలు మార్గదర్శిపై ఎన్ని కుట్రలు చేసినా ఆ సంస్థపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టలేకపోయారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మార్గదర్శిలో పెట్టుబడి పెట్టిన వారు ఆయనతో ఉన్నారంటే అది రామోజీ పట్ల ఉన్న విశ్వాసం, విశ్వసనీయత. 1969లో అన్నదాత మ్యాగ్ జైన్ తెచ్చి రైతులకు ఎనలేసి సేవలు చేశారు. 1974 ఆగస్టు 10న ఈనాడు దినపత్రికను విశాఖలో స్థాపించారు. 5 దశాబ్దాలుగా ఈనాడు పత్రిక ప్రజాచైతన్యం కోసం పని చేస్తోంది. 22 జిల్లా ఎడిషన్లు ప్రవేశపెట్టి వినూత్నమైన ఆలోచనతో ప్రజాసమస్యలను ఎండగట్టారు. రాజకీయాల్లో ఉన్న మేము ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపైన పోరాటం చేస్తాం...అధికారంలో ఉంటే సమస్యలు పరిష్కారం చేస్తాం. కానీ రామోజీ పత్రికా రంగంలో ఉండి ప్రజాసమస్యలుపై నిరంతరం పోరాడారు. 40 ఏళ్లుగా ఈనాడు నెంబర్-1గా ఉందంటే దాని వెనక రామోజీ కార్యదీక్షత, కృషి ఉన్నాయి.



రామోజీ రావు సంతాప సభలో మాట్లాడుతున్న సమాచార సఖ మంత్రి కొలుసు పార్థసారధి

కొన్ని వందల మంది జర్నలిస్టులను, నటీనటులను, గాయకులను, కళాకారులను తయారు చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఒకేసారి 7 ఛానెల్స్ పెట్టి జయప్రదం చేశారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

సేవాభావంతో ముందుకెళ్లారు.

"హైదరాబాద్ వెళ్లిన ఎవరైనా రామోజీ ఫిల్మ్ సిటీ చూడకుండా తిరిగొచ్చే పరిస్థితి లేదంటే అందులో ఆయన పడ్డ కష్టం ఉంది. విపత్తులు వచ్చినప్పుడు సేవాభావంతో రామోజీ ముందుకెళ్లారు. తుఫాన్లు వస్తే మన తెలుగురాష్ట్రాలైనా, ఇతర రాష్ట్రాలైనా సేవలందించారు. పెదపారుపూడి, తెలంగాణలోని నాగన్ పల్లి గ్రామాలను దత్తత తీసుకుని రూ.25 కోట్లతో అభివృద్ధి చేశారు. కోవిడ్ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.20 కోట్లు ఖర్చు చేసి ప్రజలకు సేవలందించారు. 40 ఏళ్లుగా నేను రామోజీని దగ్గరుండి చూశాను...ఆయనలో భయం లేదు. పోరాటం ఆయన జీవితంలో భాగం. ఏ విషయంలోనైనా రాజీలేకుండా పోరాటం చేశారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ నెంబర్-1గా ఎలా ఉంటారో...తెలుగువారికి సేవలందించిన వ్యక్తిగా రామోజీని కూడా తెలుగు జాతి శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.



రామోజీ రావు సంతాప సభలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### విలువల కోసం రామోజీ బతికారు

"ఈ రోజుల్లో రేటింగ్ లు కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వద్దకెళ్లి పనులు చేసుకుంటున్నారు. నాకు ఒక పని చెయ్యి, చెప్పిన వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వు, మంత్రి పదవి ఇవ్వు అని అడగలేదంటే అదీ రామోజీ నీతినిజాయితీ. ప్రజాస్వామ్యం అపహాస్యం అయినప్పుడు తన వంతుగా వచ్చి పోరాడారు. చాలా మంది పదువులుంటేనే సేవ చేస్తామనుంకుంటారు..కానీ రామోజీ తనకు కావాల్సింది పదవులు కాదు ప్రజా చైతన్యంతో ప్రజలకు మేలైన సేవలందిస్తానని నిరూపించారు. 1982 వరకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదు...ప్రత్నామ్నాయం కోసం ఆలోచించి పార్టీ పెట్టిన 9 నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారంటే అందులో ప్రముఖ పాత్ర రామోజీరావుది ఉంది. ఆగస్టు సంక్షోభం వస్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం రాజీలేని పోరాటం చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు స్వేచ్ఛ ఉంటుంది. ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా రంగం ప్రజాస్వామ్యానికి పిల్లర్ లాగా ఉంటుంది. ఈనాడు పత్రికలో వార్తకు ఒకసారి ఉల్లంఘన కింద నోటీసులు ఇస్తే సుప్రీంకోర్టులో కూడా పోరాడి నిలబడ్డారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

### రామోజీ సూచనతోనే రాజధానికి అమరావతి పేరు

"మార్గదర్శిపైనా అనేక కేసులు పెట్టారు...ఆయన్ను రకరకాలుగా హింసించారు. నేను ప్రజల కోసం పోరాడుతున్నా...సంపాదించిన ఆస్తులన్నీ పోయినా పర్వాలేదని రాజీపడకుండా పోరాడారు. 86 ఏళ్ల వయసులో బెడ్ పై ఉన్నా ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్నారు. నేను ఆయన్ను చూసి నేర్చుకునేది ఒకటే...వినూత్నంగా సైబరాబాద్ నిర్మించి అభివృద్ధి చేశాను. హైదరాబాద్ అభివృద్ధిలో రామోజీ స్ఫూర్తి, ఆలోచనలు ఉన్నాయి. విభజన అనంతరం ఏపీ రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని నేను ఆలోచిస్తే ఎంతో పరిశోధన చేసి అమరావతి పేరు పెట్టాలని నాకు సూచించారు. ప్రపంచమంతా అమరావతి అని మారుమోగింది. నూటికి నూరు శాతం ప్రజలు ఆమోదించిన నగరం అమరావతి. గత 5 ఏళ్లు అమరావతి ఇబ్బంది పడినా...మళ్లీ అమరావతి దశ దిశ మారుతుంది...తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుంది. రామోజీ ఎవరినీ ఆయన వద్దకు పిలవరు...తన వద్దకు ఎవరైనా రావాలని కోరుకోరు. వస్తే గౌరవంగా మాట్లాడి...ఉన్నది ఉన్నట్లు చెప్తారు. కొన్ని పత్రికలు ఉన్నాయి...వేరే పార్టీలకు సంబంధించిన వార్తలు ప్రచురించవు...కానీ రామోజీరావు మాత్రం ప్రతి పార్టీకి, నాయకుడి సంఖ్యాబలాన్ని బట్టి ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన అభిప్రాయాలను ఎడిటోరియల్ పేజీలో మాత్రమే రాశారు. నా పాలనపైనా ఎన్నో వార్తలు రాశారు. కానీ ఆయన ఒకే మాట అన్నారు...నేను పత్రికా రంగంలో ఉన్నాను...నన్ను ఎన్నిసార్లు కలిసినా నా స్వేచ్ఛకు భంగం కలగకూడదు..మిమ్మల్ని నేను ఏమీ అడగను...నన్ను మీరు ఏమీ అడగొద్దు అని చెప్పి విలువల కోసం బతికారు. పని చేస్తూ కూడా చనిపోవాలని కోరుకున్నారు. నిరంతరం పని చేయాలన్నది ఆయన ఆలోచన. ఈ ఆలోచన కొంత మంది మాత్రమే చేయగలుగుతారు. చనిపోయినప్పుడు కూడా ఎక్కడ అంత్యక్రియలు చేయాలో ముందుగానే నిర్ణయించుకున్నారు." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### తెలుగు భాషన్నా...తెలుగు జాతన్నా ఎనలేని ఆప్యాయత

"తెలుగు భాష అంటే రామోజీకి ఎనలేని అభిమానం...తెలుగుజాతి అంటే ఎనలేని ఆప్యాయత. తెలుగు జాతి, మనదేశం ఎప్పుడూ బాగుండాలని, విలువలతో కూడిన సమాజం ఉండాలని రామోజీ కోరుకున్నారు. తెలుగు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా...రామోజీ వారసత్వం కొనసాగించాలి. కిరణ్, వారి కుటుంబ సభ్యులను కూడా కోరుతున్నా...రామోజీ, ఆయన స్థాపించిన వ్యవస్థ 10 కోట్ల మంది ప్రజల ఆస్తి. రామోజీ స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించాలి. తెలుగుజాతిలో ఆయన స్ఫూర్తి ఉండాలి.

ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని మనమంతా ఎప్పటి నుండో అడుగుతున్నాం...రామోజీరావుకు కూడా భారతరత్న అడగడం మనందరి బాధ్యత. ఎన్టీఆర్, రామోజీరావు ఇద్దరూ ఇద్దరే." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అమరావతిలో రామోజీ విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు

"అమరావతి...రాజధానికి ఆ పేరు పెట్టాలని నాకు సలహా ఇచ్చారు. అందుకే ఆయన గుర్తుండేలా అమరావతిలో రామోజీ విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాజధానిలో ఏదైనా ఒక రహదారికి రామోజీరావు మార్గం అని పేరు పెడతాం. విశాఖలో ఆయన జీవితాన్ని ప్రారంభించి, పేపరు స్థాపించినందున చిత్రనగరికి రామోజీ చిత్రనగరిగా పేరు పెడతాం. ఎంతోమంది పుడతారు..చనిపోతారు..కొంతమంది మాత్రమే చరిత్రలో నిలుస్తారు. రామోజీరావు లాంటి వారే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఆయన సంస్మరణ సభ నిర్వహించడం నా అదృష్టం. రామోజీరావుకు తగిన గుర్తింపు ఇస్తాం. రామోజీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

BUY / SELL
CAPITAL
AMARAVATI
LPS PLOTS
9440662699

# ఆంధ్రప్రదేశ్ 2024 నాటి శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు

2024 నాటి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శాసనసభ ప్రొటెం స్పీకరుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సాదరంగా అయ్యన్నపాత్రుడును సభాస్థలిలో ఏర్పాటుచేసిన సింహాసనం వద్దకు తోడ్కొని వచ్చారు. సింహాసనంపై అధిష్ఠించకుండానే అయ్యన్న పాత్రుడు"ప్రజలు మనకు పదవులు ఇవ్వలేదు. మన భుజస్కంధాలపై బాధ్యతలు పెట్టారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భారతీయ జనతా పార్టీలతో రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని నిర్ణయించారు. చంద్రబాబుకు సమర్ధ పాలన చేసే శక్తి ఉందని భావించారు"అంటూ,సంక్షిప్త సమాచారం అందించారు. సభకు నమస్కరించిన అనంతరం1983 నుంచి తెలుగుదేశం పార్టీ విజయాలు సాధిస్తూనే ఉంది. ఇప్పుడు వచ్చినంత మెజార్టీలు గతంలో రాలేదు. మీ అందర్నీ కోరుకునేది ఒక్కటే. మీ అందరికీ మాట్లాడే అవకాశం ఇస్తాను. సభలో రాష్ట్రం గురించి, ప్రజల సమస్యల గురించి, వారి భవిష్యత్తు గురించి మాట్లాడండి. మా ఎమ్మెల్యే మా సమస్యల గురించి అసెంబ్లీలో మాట్లాడారు అనే గుర్తింపు రావాలి. సభను సజావుగా, ఎప్పుడూ జరగనంత ఫలప్రదంగా నిర్వహించుకోవాలి" అని సభాపతిగా నియమితులైన అయ్యన్నపాత్రుడు కరతాళ ధ్వనుల ముధ్య ప్రకటించారు.

ప్రొటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి శాసనసభ సభాపతి ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్‌లు( జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు) అయ్యన్న పాత్రుడ్ని ప్రతిపాదిస్తూ సంతకాలు చేశారు. ఈ విషయం బుచ్చయ్య చౌదరి స్వయంగా సభాముఖంగా ప్రకటించారు.

అయ్యన్నపాత్రుడు తన ప్రసంగంలో "శాసనసభ్యులు శాసనసభకు వచ్చాం, వెళ్ళిపోయాం అన్నట్లు వ్యవహరించకూడదు. సభలో ప్రశ్నలు ఎలా వేయాలో నేర్చుకోవాలి. రాష్ట్ర భవిష్యత్తుతో పాటు నియోజకవర్గలా అభివృద్ధి కోసం శ్రమించాలి. సభలో జరిగే ప్రతి సన్నివేశంను లక్షల మంది చూస్తుంటారు. స్పీకరు తక్కువగా, సభ్యులు ఎక్కువగా మాట్లాడాలి. ఆ అవకాశం నేను కల్పిస్తాను. 16వ శాసనసభకు మంచి గౌరవం వచ్చేలా ప్రవర్తించాలని కోరుతున్నాను. ఈ ఉన్నతమైన పదవిని నాకు అందించినందుకు అందరికీ ధన్యవాదములు. యన్.టి.ఆర్. ఆశీస్సులతో రాజకీయాల్లోకి వచ్చాను. 42 ఏళ్ళుగా కొనసాగుతున్నాను. నా రాజకీయ జీవితంలో గెలిచినా, ఓడినా ప్రజాజీవితంతోనే గడిపాను. బతికున్నంత కాలం తెలుగుదేశం పార్టీలో వుంటా, తెలుగుదేశం జెండా కప్పుకుని చనిపోవాలని అనుకుంటున్నాను. అందుకు మీ అందరి సహాయసహకారాలు వుంటాయని ఆశిస్తున్నాను" అన్నారు అయ్యన్నపాత్రుడు. ఒకే నియోజకవర్గం నుంచి, ఒకే పార్టీ తరుపున ఏడుసార్లు విజయం సాధించి, అసెంబ్లీ సభ్యులుగా కొనసాగిన వారు చరిత్రలో అరుదుగా కనిపిస్తారు. అలాంటి అరుదైన వారిలో అయ్యన్నపాత్రుడు ఒకరు. రాజకీయాల్లో తొలి అడుగు ఏ పార్టీలో మోపారో, ఇప్పటి వరకు ఆ పార్టీలోనే కొనసాగటం కూడా అయ్యన్న పాత్రుడి ప్రత్యేకత. 1983 నుంచి ఇప్పటి వరకూ తెలుగుదేశంలోనే ఆయన కొనసాగుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్టీ అనేక ఒడిదుడుకుల నెదురుక్కొన్నా, పరాజయం పాలైనా పార్టీనే అంటిపెట్టుకొని వున్నారు. తెలుగుదేశం తరపున ముఖ్యమంత్రి పీఠాన్నలంకరించిన నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడుల మంత్రి వర్గాలలో క్రమం తప్పకుండా



కొనసాగుతున్నారు. పలు శాఖలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఇప్పుడు (2024లో) కూడా ఎంతో ప్రాధాన్యత గలిగిన శాసనసభను నడిపే శాసనసభాపతిగా ఎన్నికయ్యారు.

1983, 1985, 1994, 1999, 2004, 2024ల్లో నర్సీపట్నం నుంచి విజయం సాధించారు. ఈయన 1983లో మాత్రమే మంత్రివర్గానికి దూరంగా వున్నారు. తెలుగుదేశం పార్టీ తొలి మంత్రివర్గంలో వారికి స్థానం దక్కకపోవటానికి అధినాయకత్వం వద్ద ఆయనకు ఆదరణ లోపం కాదు. మంత్రులను అధికంగా నియమించటం వల్ల ప్రభుత్వంపై భారమని అప్పటి ముఖ్యమంత్రి తారక రామారావు అభిప్రాయపడి, మంత్రి మండలిని కుదించారు. అంతకుముందు మంత్రి వర్గాలలో 30 మంది వరకు వున్న చరిత్ర మనకుంది. టంగుటూరి అంజయ్య గారి మంత్రి మండలి సభ్యుల సంఖ్య 43 గావుండటం గమనార్హం. 1983లో ముఖ్యమంత్రి మంత్రివర్గాన్ని కుదించే ప్రయత్నంలో భాగంగా అయ్యన్న పాత్రుడుకు స్థానం లభించలేదు. 1984 ఆగష్టు సంక్షోభం అనంతరం రామారావుముఖ్యమంత్రిగా రెండవసారి ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో కూడా అయ్యన్నపాత్రుడుకు స్థానం దక్కలేదు. ఆగష్టులో పార్టీ ఒడిదుదుకులకు గురికావటం, మళ్ళీ ముఖ్యమంత్రి కావటం లాంటి క్లిష్టసమస్యల్లో వున్న రామారావు పలు సమీకరణల దృష్ట్యా అయ్యన్నపాత్రుడుకు మంత్రిమండలిలో చేర్చుకోలేక పోయారు. 1985లో కొలువుతీరిన రామారావు మూడవ మంత్రివర్గంలో అయ్యన్నపాత్రుడుకు సహాయమంత్రిగా అవకాశం లభించింది. సాంకేతికవిద్యా శాఖతో పాటు, క్రీడల శాఖ కూడా ఆయనకు అప్పగించబడింది. 1994లో ఏర్పాటయిన రామారావు మంత్రివర్గంలో రోడ్లు భవనాలు, పోర్టుల శాఖలు ఆయనకు అప్పగించబడింది. 1995లో చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో అంతకుముందు ఆయన నిర్వహించిన రోడ్లు, భవనాల శాఖతో పాటు పోర్టులు శాఖను కూడా నిర్వహించారు. దాని నిర్వహణలో వుండగానే 1996లో శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు. అధిష్టానం ఆదేశం మేరకు అనకాపల్లి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి, విజయం సాధించి, పార్లమెంటు సభ్యులుగా లోక్‌సభలో అడుగుపెట్టారు. 1999 నాటి చంద్రబాబు నాయుడు రెండవ మంత్రివర్గంలో కూడా చేరారు. ఈసారి అడవులు, పర్యావరణం, సైన్స మరియు టెక్నాలజీ శాఖలను చేపట్టారు. 2001 లో కూడా మంత్రిగా నియమితులై అనేశాఖలు నిర్వహించారు. 2004లో విజయం సాధించినా, ప్రతిపక్షంలో కొనసాగవలసివచ్చింది. ప్రతిపక్షంలో వున్నా ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించేవారు.

రాజకీయ నేపథ్యం గల కుటుంబం: రాజకీయంగా మంచి గుర్తింపు పొందిన కుటుంబం అయ్యన్నపాత్రుడుడి. వీరి తాత దుత్తుల లచ్చాపాత్రుడు నర్సీపట్నం గ్రామపంచాయితీ అధ్యక్షులుగా 38 ఏళ్ళు పనిచేశారు. 1955లో లచ్చాపాత్రుడు గొలుగొండ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కె.యల్.పి. అభ్యర్థిగా పోటీచేసిన పి. తమ్మునాయుడుని ఏడువేలకు పైగా ఓట్ల మెజారిటీతో ఓడించారు. 1962 ఎన్నికల తర్వాత గొలుగొండ నియోజక వర్గం పాలేరులో కలపబడింది. 1967 ఎన్నికల్లో బర్చాపాత్రుడు నర్సీపట్నం నుంచి కూడా స్వతంత్ర అభ్యర్ధిగానే పోటీచేసి అంతరుముందు అదే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన ఆర్.యస్. ఎస్. రాజును ఓడించారు. తిరిగి 1967, 1972 ఎన్నికల్లో కూడా ఆర్.యస్. యస్. రాజు విజయం సాధించారు. లచ్చాపాత్రుడు ఒక విడత మండలి సభ్యులుగా కూడా పనిచేశారు.

చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి: విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల అవగాహన పెంచుకొని, అనుభవం సంపాయించేవారు. అతి కొద్దిమంది. మాత్రమే వుంటారు. అలాంటి వారిలో అయ్యన్నపాత్రుడు ఒకరు ఒక విధంగా చెప్పాలంటే రాజకీయాల్లో ప్రవేశించేనాటికే ఆయన ఆ రంగపు అనుపానులన్నీ అవగతం చేసుకొన్నారు. అల్లిపూడిలో ఆయన జన్మించినా, ప్రాథమిక విద్య మొత్తం నర్సీపట్నంలోనే సాగింది కాకినాడ కళాశాలలో చేరి డిగ్రీ పూర్తి చేశారు. తాతగారు సర్పంచ్‌గా దీర్ఘకాలం కొనసాగటం, ఆ తర్వాత శాసన సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా కూడా పనిచేయటం వల్ల, చిన్ననాటి నుండే అయ్యన్నపాత్రుడుకు రాజకీయం ఒంటబట్టింది. అదేవిధంగా ప్రజలతో అవినాభావ సంబంధాలు ఏర్పడ్డాయి. తాతగారు స్వతంత్ర భావాలతో కొనసాగటం, స్వతంత్ర అభ్యర్థిగానే విజయ సాధించటం, కాంగ్రెస్‌కు దూరంగా ఉండటం గమనించిన అయ్యన్న పాత్రుడు కూడా అదే మనస్తత్వం అలవరుచుకొన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ స్థాపించినపుడు మరో ఆలోచన లేకుండా ఆ పార్టీ వైపు నడిచారు. విశాఖపట్నం జిల్లాలో తెలుగుదేశంకు పార్టీ సీనియర్ నేతగా కొనసాగుతున్నారు. రాజకీయాలలో కొత్త వరవడి సృష్టించటం కోసం రామారావు పార్టీ స్థాపించినపుడు ఆయన మాటలకు ఆకర్షితుడైన అయ్యన్న పాత్రుడు అధినేత మాటలకు కట్టుబడి, వారిబాటలోనే నడవటం గెలుపుకు కారణం అంటారు ఆయన్ని బాగా ఎరిగినవారు. అందువల్లనే నర్సీపట్నంలో ఏడుసార్లు విజయం సాధించిన వారి నమ్మకం. 1996లో అయ్యన్న పాత్రుడు అనకాపల్లి పార్లమెంటు స్థానానికి పోటీ చేయటంవల్ల ఏర్పడిన కాళీ పూడ్చటంకోసం జరిగిన ఉప ఎన్నికల్లో కూడా తెలుగుదేశం అభ్యర్థి వేచాలపు శ్రీరామమూర్తి విజయం సాధించారు. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెసు అభ్యర్థి (1989)సాగి కృష్ణమూర్తి రాజు, 2009లో కాంగ్రెసు అభ్యర్థి బోలెం ముత్యాల పాప, 2019లో వైసిపి అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్‌లు మాత్రమే.

శాసనసభాపతిగా నియమితులైన చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏడు పర్యాయములు శాసన సభ్యులుగా, ఒక పర్యాయం పార్లమెంటు సభ్యునిగా విజయం సాధించారు.

దాసరి ఆళ్వారస్వామి
అనుభవ పాత్రికేయులు
చరవాణి: 93938 18199

# 'భరోసా' లేక భారంగా సాగు

**గడిచిన ఐదేళ్లూ ఈ పాటికే ఖాతాల్లోకి..**

**పెట్టుబడి ఖర్చుల కోసం అన్నదాత అగచాట్లు..**

**ప్రతీ రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అంటూ సూపర్‌సిక్స్‌లో కూటమి హామీ**

**పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ ఊసెత్తని ప్రభుత్వ పెద్దలు.. అప్పుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ అన్నదాతల ప్రదక్షిణలు**

**ఐదేళ్ల పాటు పెట్టుబడి సాయం సమయానికి అందించిన వైయస్ జగన్ ప్రభుత్వం**



అమరావతి: ఖరీఫ్ ఊపందుకుంటున్న వేళ పెట్టుబడి ఖర్చుల కోసం చేతిలో చిల్లిగవ్వలేక అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అప్పుల కోసం ముప్పుతిప్పలు పడుతున్నారు. గత ఐదేళ్లుగా ఏటా మూడు విడతల్లో పెట్టుబడి సాయం చేతికందగా ఈసారి వ్యవసాయ పనులు మొదలైనా దిక్కులు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ఆర్బీకేలలో విత్తనాలు, ఎరువులు నిల్వ చేయడంతోపాటు కొన్ని సందర్భాల్లో పీఎం కిసాన్ కంటే ముందుగానే తొలి విడత పెట్టుబడి సాయం చేతికందిన వైనాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

ఈ డబ్బులు రైతులు దుక్కి దున్ని భూమిని సిద్ధం చేసుకోవడం, సబ్సిడీ పచ్చి రొట్ట విత్తనాలు వేసుకోవడం, నారుమళ్లు పోసు కోవడం, నాట్లు వేయడం లాంటి అవసరాలకు ఉపయోగపడేవి. గతంలో వైయస్ఆర్ రైతు భరోసా ద్వారా ఏటా మూడు విడతల్లో అందించిన సాయం సన్న, చిన్నకారులకు ఎంతగానో ఉపయోగపడేది. రాష్ట్రంలో అర హెక్టార్ (1.25 ఎకరాలు) లోపు విస్తీర్ణం కలిగిన రైతులు 50 శాతం మంది ఉండగా హెక్టార్ (2.50 ఎకరాలు) లోపు విస్తీర్ణమున్న రైతులు 70 శాతం మంది ఉన్నారు.

అర హెక్టార్ లోపు సాగుభూమి ఉన్న రైతులు వేసే పంటలకు అయ్యే పెట్టుబడిలో 80 శాతం ఖర్చు రైతు భరోసా రూపంలో అందడంతో వారికి ఎంతో ఊరటగా ఉండేది. తాము అధికారంలోకి వస్తే ప్రతీ రైతుకు రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందిస్తామని సూపర్ సిక్స్‌లో టీడీపీ %-% జనసేన కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రకటించారు. ఒకపక్క వ్యవసాయ పనులు జోరందుకున్నా ప్రభుత్వ పెద్దలెవరూ ఇంతవరకూ ఆ ఊసెత్తక పోవడం పట్ల రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పేరు మార్చేందుకే ఉత్సాహం..

ఇచ్చిన హామీ కంటే మిన్నగా వైయస్ఆర్ రైతు భరోసా పీఎం కిసాన్ ద్వారా ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో రూ.67,500 చొప్పున పెట్టుబడి సాయాన్ని అందించి వైఎస్ జగన్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. ప్రతీ రైతు కుటుంబానికి ఏటా మే/ జూన్‌లో రూ.7500, అక్టోబర్‌లో రూ.4 వేలు, జనవరిలో 2 వేలు చొప్పున క్రమం తప్పకుండా జమ చేశారు. ఏటా సగటున 51.50 లక్షల మందికి ఐదేళ్లలో వైఎస్సార్ రైతు భరోసా%-% పీఎం కిసాన్ కింద రూ.34,288.17 కోట్లు జమ చేసి రైతులకు అండగా నిలిచారు.

భూ యజమానులతో పాటు అటవీ, దేవదాయ భూసాగుదారులకే కాకుండా సెంటు భూమి లేని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కౌలుదారులకు ఐదేళ్లూ వైఎస్ జగన్ ప్రభుత్వమే సొంతంగా పెట్టుబడి సాయం అందించి అండగా నిలిచింది. పీఎం కిసాన్ కింద 2024%-%25 సీజన్ తొలి విడత సాయాన్ని మాట ప్రకారం కేంద్రం ఇటీవలే జమ చేసింది. సీఎం చంద్రబాబు కూడా అదే మాదిరిగా రైతన్నలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ.20 చొప్పున పెట్టుబడి సాయాన్ని కేంద్ర సాయంతో సంబంధం లేకుండా ఇవ్వాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. వైఎస్సార్ రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవగా మార్చటంలో చూపిన ఉత్సాహాన్ని సాయం అందించడంలోనూ ప్రదర్శించాలని కోరుతున్నారు.

పెట్టుబడి కోసం అగచాట్లు..

గత ఐదేళ్లు పెట్టుబడి సాయం సకాలంలో అందింది. దీంతో అదునులో విత్తనాలు కొనుగోలు చేసేవాళ్లం. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం ఎప్పుడు ఇస్తుందో చెప్పడం లేదు. కేంద్రం నుంచి పీఎం కిసాన్ సాయం అందింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఇంతవరకు విడుదల కాకపోవడంతో పెట్టుబడి కోసం అగచాట్లు తప్పడం లేదు. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

–కారసాని శివారెడ్డి. సూరేపల్లి, బాపట్ల జిల్లా

సాగు ఖర్చుల కోసం ఇబ్బందులు..

గత ప్రభుత్వం ఏటా క్రమం తప్పకుండా అందజేసిన వైయస్ఆర్ రైతు భరోసా సాయం రైతులకు కొండంత అండగా నిలిచేది. ఏటా మూడు విడతలుగా రైతుల ఖాతాలో నేరుగా జమ చేసి భరోసా కల్పించేది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం పెట్టుబడి సాయం డబ్బులు ఇవ్వకపోవడంతో సాగు ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– చింతల రాజు, బురదకోట, ప్రత్తిపాడు రూరల్, కాకినాడ జిల్లా

– ప్రభాకర్, రైతు, తిరుపతి రూరల్ మండలం

వ్యవసాయం ఇక కష్టమే

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూన్ నెలలో రైతు భరోసా సాయం ఖాతాలో పడేది. ఇప్పుడు ప్రభుత్వం మారడం వల్ల రైతుల గురించి ఆలోచన చేసే విధంగా కనిపించడం లేదు. పరిస్థితి ఇలాగే ఉంటే రైతులు వ్యవసాయం చేయడం కష్టమే,

– ఆకుల నారాయణ రైతు వంగర

సాయం చేయాలి...

మాలాంటి పేద రైతులకు గత ప్రభుత్వం అందించిన రైతు భరోసా సాయం ఎంతో ఉపయోగపడేది. ప్రస్తుతం వ్యవసాయ పనులు, సేద్యం ప్రారంభమైనా కొత్త ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు అందకపోవడం విచారకరం. రైతుల పట్ల ప్రభుత్వాలు సానుకూల దృక్పథంతో ఆలోచించి సాయం చేయాలి.

– వెన్నపూస కృష్ణారెడ్డి, ఖాన్‌సాహెబ్‌పేట, మర్రిపాడు మండలం

## పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మరో అక్రమ కేసు

పల్నాడు జిల్లా: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మరో కేసు నమోదైంది. పిన్నెల్లిని కదలనివ్వకుండా అడ్డంగా నిలబడిన శివ.. అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి యత్నించాడు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ నేత దౌర్జన్యానికి దిగాడు. శివ ఇచ్చిన ఫిర్యాదుతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేశారు.. అయితే పిన్నెల్లిపై దాడికి యత్నించిన శివపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. పిన్నెల్లిపై అక్రమంగా కేసు నమోదు చేయడంపై వైయస్ఆర్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిన్నెల్లిని కోర్టులో హాజరుపర్చేందుకు తీసుకువచ్చిన సమయంలో కోర్టు వద్దే టీడీపీ కార్యకర్తలు ఆయనపై దురుసుగా వ్యవహరించారు.కోర్టు ముందే పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారు. పిన్నెల్లి కోర్టు లోపలికి వెళ్తున్న సమయంలో మాచర్లకు చెందిన టీడీపీ కార్యకర్త కొమేర శివ అడ్డంగా నిలబడి దురుసుగా మాట్లాడాడు. ఆయనపై దాడి చేయబోయాడు. కోర్టు వద్ద పోలీసులు వ్యవహరించిన తీరు అందరినీ విస్మయానికి గురి చేసింది. మాజీ ఎమ్మెల్యేని కోర్టులో హాజరుపరుస్తున్న సందర్భంలో ప్రత్యర్థి పార్టీ అయిన టీడీపీ కార్యకర్తలను అక్కడకు అనుమతించడమే కాకుండా వారు రెచ్చగొట్టేలా దుర్భాషలాడుతున్నా, బాణాసంచా కాల్చుతూ వికృత చేష్టలకు పాల్పడుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. పిన్నెల్లిపై టీడీపీ కార్యకర్తలు దాడి చేసే అవకాశం ఉందని తెలిసి కూడా ఆయన్ని కోర్టుకు తీసుకువచ్చే సమయానికి వారిని చెదరగొట్టలేదు. పిన్నెల్లిని కోర్టు లోపలికి తీసుకువెళ్లే సమయంలో ఆయన ముందు పోలీసులు ఎవరూ లేరు. అందువల్లే టీడీపీ కార్యకర్త శివ కోర్టు ప్రాంగణంలోనే నేరుగా పిన్నెల్లికి ఎదురు రాగలిగాడు. వెంటనే అతన్ని నిలువరించకపోగా, అతను కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నా, దాడికి యత్నించినా పట్టించుకోకపోవడం పోలీసుల ఉద్దేశపూర్వక చర్యేనని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు మర్శిస్తున్నాయి. పైగా, ఉద్దేశపూర్వకంగా కోర్ట వద్దే పిన్నెల్లికి అడ్డు నిలబడి, దుర్భాషలాడిన టీడీపీ కార్యకర్త శివే తనపై పిన్నెల్లి దాడి చేశారంటూ మాచర్ల పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాధ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO’s

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానదంరం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI’s Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699




రామోజీ రావు సంతాపసభ లో కుటుంబ సభ్యులు



అమరావతి నిర్మాణానికి రూ. 10కోట్ల చెక్కును ముఖ్యమంత్రికి అందచేస్తున్న రామోజీ రావు కుటుంబీకులు



రామోజీ రావు సంతాపసభ లో కుటుంబ సభ్యుల తో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యన్. రామ్- హిందూ పత్రిక



రామోజీ రావు సంతాపసభ లో పాల్గొన్న సినీ ప్రముఖులు

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan